

# వరప్రసాదం

చిలుకూరి శేషగిరిరావు

చిన్నప్పటినుండియు నేనూ పద్మ ఒక్కచోటనే పెరిగి ఒక్కచోటనే ఆడుకుంటూ ఒక్కకంచంలోనే తింటూ ఒక్కమంచం మీదనే పడుకుంటూ వుండేవాళ్లం. ఒక్క నిమిషమన్నా ఒకరినొకరు విడిచియుండే వాళ్లం కాము. మేము ఎంతో ముచ్చటగా బువ్వాలాట ఆడుకుంటూ వుంటే మా అత్తయ్య మా నాన్నను పిల్చి మమ్మల్ని చూపిస్తూ "చూశావురా అన్నయ్యా! చిలకా గోరింకల్లాగా, సీతారాముల్లాగ ఎంత ముచ్చటగా యున్నారో!" అనేది. ఆ మాటలు విని మా అమ్మ మురిసిపోయేది. నేను మా దొడ్లో ఉన్న జామిచెట్టు ఎక్కినప్పుడు పద్మ చెట్టుదగ్గరకు వచ్చి 'బావా! నాకు జామికాయలివ్వవూ?' అంటూ చేతులుజాచి మృదువుగా అడిగేది. ఆ మాటలకు నేను ముగ్ధుణ్ణయి ఆమె 'వద్దు' అనేదాక కాయలు ఆమె వొడినిండా పోసేవాణ్ణి. పద్మ ఏదితిన్నా నాకు పెట్టకుండా తినేదేకాదు. నేనూ అంతే పద్మనాన్నకు బెజవాడకు ట్రాన్స్‌ఫర్ అయింది. మేమెంతచెప్పినా వినక వాళ్లనాన్న పద్మాన్ని తీసుకొని వెళ్లిపోయాడు. చాలా రోజులవరకు నేను పద్మకోసం బెంగ పెట్టుకున్నాను. పద్మకూడా నాకోసం బెంగ పెట్టుకొని జ్వరంపడ్డదని మా అత్త వుత్తరంకూడా వ్రాసింది.

నేను క్రమంగా చదువు గొడవలో పడి పద్మసంగతి మరచిపోయేవాణ్ణి కాని శలవురోజులలో అక్కడికి వెళ్లటం మానేవాణ్ణి కాను. పద్మకు యుక్తవయస్సు వచ్చినందున పెండ్లి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మానాన్న మా అత్త పద్మను నా కివ్వాలనుకున్నారు. కట్నందగ్గర పేచీ పెట్టింది మా అమ్మ. అందుచేత వారు యింకో సంబంధం చూచుకున్నారు. నా ముద్దులపద్మ నాకు దక్కకపోవుట చేత నా గుండెల్లో రాయిపడింది. బెంగతో ఖాయిలా పడ్డాను. నెలరోజులవరకూ నాకు స్కూల్లోని పాఠాలు బుర్రకెక్కలేదు. రాత్రులంతా నిద్రపోక తలగడా అంతా తడిసిపోయేట్టు ఏడ్చేవాణ్ణి. పద్మకు కార్యంకూడా అయింది. మమ్మల్ని పిలిచారు కాని నేను వెళ్లలేదు.

రెండేళ్లకల్లా మా నాన్నకు జబ్బుచేసి చనిపోయాడు. మా అత్తా, పద్మా మమ్మల్ని చూట్టానికి వచ్చారు. నేను పద్మను గుర్తుపట్టలేక పోయాను. ఆమెయందు సౌందర్యం మునుపటికంటె వేయిరెట్లు ఎక్కువయినది. ఆ జగన్మోహన లావణ్యంచూచి ముగ్ధుణ్ణయి పోయాను. ఆడవాళ్లు అరటి స్తంబాల్లాగ ఎంతత్వరగా ఎదిగిపోతారని ఆశ్చర్యపడ్డాను. పద్మయందు అనేకమార్పులు కనుపించినవి. మునుపుచనువుతో "బావా!" అంటూ నన్ను ఎల్లప్పుడు వదిలి యుండేది కాదు ఇప్పుడు నన్నుచూసి సిగ్గుపడుతూ నావంకనన్నా చూడక దూరదూరంగా తిరిగేది.

ఒకనాడు సాయంకాలము నేను మేడమీద కూర్చున్నప్పుడు పద్మ వచ్చింది. నేనామెను పిల్చి కూర్చోమన్నాను. అందుకు పద్మ సిగ్గుపడుతూ నాకు దూరంగా యున్న కుర్చీలో కూర్చున్నది. నేను "పద్మా! నన్నింతల్చ

నిరసనగా చూచుట నీకు న్యాయమా? చిన్నప్పటినుండియు మనమెంత అన్యోన్యముగ మెలగితిమో అదిఅంతా మరచి పొయ్యేవా? కట్నమున కాశించి నిన్ను త్రోసిపుచ్చానని నాపైఆగ్రహమును బూనితివా? 'చిన్ననాట నుండియు నాతో మెలగినదానవు నా గుణమును గ్రహింప జాలక పోతివిగదా? ఇంతవరకు నీకై రాత్రింబవళ్లు ఎంత విలపించితినో నీ వెరుగుదువా? ఇంతవరకు నేను వివాహితుడుగ నుండుట నీయందలి బద్ధానురాగమని యెరుంగుము. ఎల్లప్పుడు నీ నామస్మరణమే జేయుచుంటిని నన్నాదరముగా జూచు జనకుడు దివి నలంకరించెను" అని వాపోవుచుంటిని. నా కన్నులనుండి అశ్రుధారలు రాలుచుండెను. పద్మ మొగము చిన్నబుచ్చుకొని "బావా! విచారింపకుము. ఎవ్వరును యీ ప్రపంచమున శాశ్వతముగ నుండరు కదా? మృతినొందిన వారికై విలపించిన తిరిగి వత్తురా? కనుక విచారముడుగుము" అని తన పైట కొంగుతో నా కళ్లు తుడిపించింది, నేను మెల్లిగ ఆమె కరములను బట్టుకొని నా వైపుకు లాక్కున్నాను; కాని పద్మ తటాలున తనచేతులను విదల్చుకొని "బావా! జరిగినదేదియో జరిగినది. చిన్ననాటి సంగతులన్నియు మరచిపొమ్ము నేనింక పరులదాననని ఎరుంగుము. నాశరీర మీవరకే యొకరికిచ్చిన దానను. దానిని తిరిగి యింకొకరికీయ నామనమంగీకరింపదు నీవింక నాపై యాశను వీడుము" అని అన్నది. ఆమె మాటలు వినగానే నా శరీరము బగ్గుమని మండింది


"ఔరా! స్త్రీలెంత చంచలస్వభావులు? చిన్ననాటనుండియు నన్ను ప్రేమించి నేడెవ్వడో తన్ను వివాహమాడగనే చిరకాలమునుండియు నాయందున్న అనురాగమును ద్రోసిపుచ్చి నాకు నీతులు గరపుచున్నది. నాయొక్క క్షుదటను ఆమెపైబడి ఆమెను నాబాహువల్లరుల యందు నలిపి పారేయాలన్నంత ఉద్రేకం కలిగింది. అది యుచితము కాదని నా అంతరాత్మ బోధించుటచేత నా యుద్రేకము నణచుకొని యూరకుంటిని.

ఈ సంగతి జరిగిన ఆరునెలలకల్లా చొల్లంగి అమావాస్య వచ్చింది. ప్రతి సంవత్సరముకంటె ఆ సంవత్సరం విశేషమైన పర్వదినం అవటంచేత అన్ని గ్రామములనుండి వేలకొలది జనం తండోపతండంగా వచ్చి పడుతున్నారు. పల్లెటూళ్లనుంచి వచ్చినరెండెడ్ల బండ్లకు లెక్కాపత్రం లేదు. ఈ బండ్లు చొల్లంగి రేవంతా ఆక్రమించినవి. ఇంక దారి పొడుగుగా ఉన్న కాఫీహోటళ్లకు మినపరొట్టె పళ్లాలకు, మంచం మిఠాయికొట్లకు కిళ్లీ దుకాణములకు లెక్కాజమా లేదు, ఆరోజు సముద్రంలో స్నానంచేసి చొల్లంగిలోని ప్రసన్నాంజనేయుని దర్శించిన వడతులకు సంతానానికి లోటులేదని ప్రతీతి. మొత్తానికి కాకినాడలోని సత్రాలు అద్దెకొంపలూ అంతా నిండిపోయింది. జనం యిసుక వేసిన రాలకుండా యున్నారు.

రేపే అమావాశ్య అవటంచేత మా కాలేజీకి శెలవు యిచ్చారు. నేను సాయంత్రం రూములో కూర్చుండి మాగ్జయిను చదువుతున్నాను. ఇంతలో 'అత్తా! అత్తా!' అని తలుపుకొట్టిన చప్పుడయింది. మా అమ్మ వెళ్లి తలుపు తీసింది గుమ్మంలో పద్మా వాళ్ల నాయనమ్మ ప్రత్యక్షమయ్యారు. మాఅమ్మ నవ్వుతూ "ఏమిటి విశేషాలు అత్తయ్యా!" అంది. అప్పుడామె "ఏమీలేదే! మన పద్మ కాపరానికి వెళ్లి మూడేళ్లయినా యింకా పిల్లా! జెల్లా! అంటూ ఒక నలుసన్నా లేదు. నాకళ్లలో దాని కడుపునపుట్టిన బిడ్డనుచూచి సంతోషంగా యీ ఘటాన్ని సాగనంపుదా మనుకున్నాను. ఇక్కడ ప్రసన్నాంజనేయుడు అందరికీ సంతానం యిస్తున్నాడని తెలిసి ఆ ఆశకూడా తీర్చుకొని పోదామని వచ్చాను" అని చిన్ని దీర్ఘోపన్యాసం యిచ్చింది. పద్మ తనలోతాను చిరునవ్వు నవ్వుకొన్నది.

ఆరాత్రి నాకు సరిగా నిద్రపట్టలేదు. వచ్చేబండ్లకు పోయేబండ్లకు విసుగు విరామంలేదు. జనుల కోలాహలం పాటలు, యీలలు, భజనలు, కార్ల "బొం, బొం" అను చప్పుళ్లు ఎక్కువయింది. దుప్పటి ఎంతగట్టిగా తన్ని పెట్టుకొని నిద్రపోయినా కళ్లు మూతలుపడలేదు. ఇంతలోకే నా ఫ్రెండ్సువచ్చి నన్ను కాల్చేశారు. అప్పుడు టైము మూడున్నర అయింది. నా ఫ్రెండ్సును రూములో కూర్చుండబెట్టి మేడమీదనున్న మా అమ్మగదిలోనికి వెళ్లాను తువాలు తెచ్చుకోడానికి గదిలోలైటు వెలుగుతున్నది. తలుపు ఓరవాకిలిగా వేసియున్నది ఎవరన్నా లోపల

వున్నారేమోయని తలుపుసందులోంచి తొంగిచూశాను. ఎప్పుడు వెళ్లిందో కాని పద్మ స్నానంచేసివచ్చి తడిబట్ట విప్పేసి పెట్టెలోనుంచి పట్టుచీర తీసుకొంటున్నది. ఆ లైటుముందు ఆనగ్నసౌందర్యం చూశేటప్పటికి నాకళ్లు మిరుమిట్లు కొల్పినవి. ఆమె సమున్నత సుందరవక్షోజములు నన్ను ఆహ్వానిస్తున్నవి. స్నానము చేసిరావటంచేత ఆమెకురులు యిటు నటు జీరాడుచు పిరుదులపై నాట్యము సల్పుచున్నవి. ఆమె సన్ననినడుము మిలమిల లాడుతున్నది. ఆమె సౌందర్యం చూస్తూన్న కొలది నాకు వుద్రేకం ఎక్కువైనది. ఒక్కసారి ఆమెను కౌగలించుకోవాలనిపించింది. నా అంతరాత్మ అంతసాహసము కూడదని వారించినది. కాని నేనొక్క నుదుటలోనికి లంఘించి ఆమె నడుము నా రెండు బాహాలచే బంధించి గట్టిగా ఆమెవక్షము నా వక్షమున కదుముకొని పద్మకన్నులపైన బుగ్గలపైన, వక్షములమీదను, దొరికిన చోట్లెల్లా కొన్ని వేలముద్దుల వర్షం కురిపించాను. నా బాహువుల్లో వూపిరి



సలుప వీలులేకుండా ఆమెను నలిపివేస్తున్నాను. నా పట్టునుండి తప్పించుకొనుటకు ఆమె విశేషప్రయత్నములు చేసి నా బాహుల గదల్పజాలక లొంగిపోయింది. మెల్లిగా ఆమె నెత్తుకొని సమీపములోనున్న మంచముపై జేర్చినా ప్రణయతృష్ణ చల్లారువరకూ ఆమె అధరామృతమును త్రనివి తీరగోలాన్ను.

నాకు ఉద్రేకముపోయి భయం కలిగింది. నేను ఉద్రేకమున సల్పిన అత్యాచారమునకు ఆమె సుకుమార దేహమెంత నొచ్చెనో యని పరితాపం కలిగింది. ఈ సంగతి మా అమ్మతో జెప్పుతుందేమో యన్ని భయపడ్డాను. ఏలాగో స్నేహితుల బలవంతాన్ని తీర్థానికివెళ్లి స్నానం చేశాను. మార్గంలో ఎన్నో వినోదాలు జరుగుతున్నా నా మనస్సులో ఉబలాటం ఎక్కువ అవటంచేత వాటి నన్నిటెని పరికింపక యింటికి జేరుకున్నాను. అతి కష్టం మీద నాలుగు మెతుకులు నోట్లోవేసుకొని నా రూము లోనికి వెళ్లి కూర్చున్నాను. కాని నా మనస్సులోని ఆరాటానికి అంతులేదు. ఎవరికీ మొగం చూపించటానికి భయంవేసింది. సాయంత్రము ఆరుగంటలకు కొంచెం తలదువ్వుకొని సూటువేసుకొని కూర్చున్నా. మెల్లిగా తలుపుతీసుకొని నాముందు వచ్చి నిల్చున్నది పద్మ. ఆమెను చూడగానే నా శరీరంలో వడపుట్టింది. పద్మ యేనాం సిల్కుచీర కట్టుకొని దక్షిణాది పట్టు రవిక తొడుక్కున్నది. మల్లెపూలవాలు జడవేసుకొని మధ్య మధ్యదవనం పెట్టుకొన్నది. ఆమె మెల్లిగా నన్ను సమీపించి "బావా! లవకుశటాకీకి వెళ్లుదామా" అన్నది చిరునవ్వుతో. ఆమాటను వినేటప్పటికి నా ప్రాణాలుకు దుటబడ్డవి. నేను దీనంగా "పద్మా! ప్రొద్దున్న నేను ఉద్రేకానికి గావించిన పనికి క్షమింపుము" అన్నాను ఆమెకళ్లలోకి చూస్తూ "పోదూ! అంతా మోటుసరసం. నిన్ను శిక్షించాలని కొంటెతనంగా చూస్తూ మృదువుగా నా దవడపై ప్రహరించినది. నేను మందహాసంచేస్తూ ఆమెను నా కౌగలిలోనికి లాక్కున్నాను. పద్మ నన్నాటంకపరుపలేదు.

మేమంతా కలసి "లవకుశ" టాకీ చూశాము. మా గుమ్మంలో తోలుబొమ్మలాడుతూ ఉంటే మా అమ్మ పద్మ నాయనమ్మా చూస్తూన్నారు. నేను నా గదిలోని మంచం మీద పడుకున్నాను. ఇంతలో పద్మ వచ్చి "బావా! అప్పుడే నిద్రయా?" అని మెల్లిగా పిలిచింది. నేను లేచి "ఏమి పద్మా! తోలుబొమ్మలాట చూడకుండా వచ్చావు?" అని ప్రశ్నించాను. పద్మ నవ్వుతూ "పోనిద్దూ" విలేజీ బ్రూట్సులాగ ఆ భాగోతం ఎవరు చూస్తారు అంది "పోని పోయి పండుకో" అన్నాను. "ఆమె అబ్బా! ఒక్కదాన్నే ఒంటరిగా పడుకోలేను బావా" అన్నది. నేను మందహాసము చేస్తూ "పద్మా! నా దగ్గర పడుకో నీకు భయముండదు" అని ఆమెను నా ప్రక్కలోకి జేర్చుకున్నాను. ఆ రాత్రి నేను స్వర్గసుఖం అనుభవించేనంటే నమ్మండి.

సంవత్సరం కాగానే మా పద్మకు మగపిల్లవాడు పుట్టాడు. బారసాలకు రమ్మని వుత్తరం వ్రాసింది మా అత్త. నేను పరమానంద భరితుణ్ణయ్యాను. పద్మకు చాలా విలువగైన జరీచీర, పిల్లాడికి కడియాలు మురుగులు, ఆమె భర్తకు (అతనియందు నాకు యిష్టము లేకపోయినను పద్మ చిన్నబుచ్చుకొంటుందని) సేలంచాపు చదివించాను. పద్మ ప్రోత్సాహంవల్ల ఆ పిల్లాడికి నాపేరు పెట్టారు. మా ముసలమ్మ చోల్లంగి ప్రసన్నాంజనేయుని వరప్రసాదమని మురిసిపోతూ పిల్లవాణ్ణి వొదలటంలేదు. పద్మ ఒంటరిగా యున్నప్పుడు నేను నవ్వుతూ "పద్మా! మా వూరికి వచ్చినందుకు నీకు వరప్రసాదం లభించినది" అన్నాను. ఆమె నవ్వుతూ "బావా! యిదిఅంతా నీ అనుగ్రహం" అంది మెల్లిగా పిల్లవాణ్ణి నా చేతుల్లోకి అందిస్తూ.

---




మూడు సంవత్సరాల వుత్తరవాదము

మా వద్ద అన్ని రకముల హార్మోనియములు మా సొంత ఫ్యాక్టరీలో మంచి అనుభవశాలులైన పనివాండ్రచే మేమే తనిఖీ చేసి చేస్తున్నాము. తమకు కావలసిన హార్మోనియములకు మాకు వ్రాసిన గమనికతో చూచి మూడు సంవత్సరాల గ్యారంటీతో వెంటనే పంపబడును. మరామత్తులున్న చెప్పిన కాలానికిన్నీ తక్కువ చార్జికిన్నీ తృప్తికరంగాన్ను చేస్తాము. వెలలజాబితా యినాము.

బొంబాయి హార్మోనియం ఫ్యాక్టరీ,
23, బ్రాడ్‌వే మద్రాసు.



స్త్రీ పురుష ప్రేమరహస్యం

వెల రూ, 1-0-0

ఓరియంటల్ బుక్ డిపో

మద్రాసు






3 వరసల చెయిను రూ. 17-0-0. 2 వరసల చెయిను రూ. 12-0-0
కాలర్ వడ్డాణం రూ. 25-0-0. సాదా గట్టి వడ్డాణం రూ. 20-0-0
(గజ్జెలు కట్టి నగిషీపని చేసింది)
గాజులు రూ. 2-0-0 మొదలు రూ. 2-8-0 వరకు.

పైని చెప్పిన నగలు అసలు బంగారమునకు సమానమైనది.

రెండు సంవత్సరాల వుత్తరవాదము

వెలల జాబితా వుచితముగా దొరకును

N. M. G. జ్యూయలరీ

నెం. 99, చైనాబజారు, మద్రాసు


Edited, Printed and Published by P. Gopalaswami Naidu:
At the Publicity Press, 1/10, Stringer Street, G. T., Madras.